ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

నమ్ముడద్దు.. మోసపోవద్దు..

మాది చల్‌గల్. నా వయస్సు 65 ఏండ్లు. కాంగ్రెస్ నాయకులు అన్నట్లు 3 గంటల కరెంటు ఇస్తే రైతులు వ్యవసాయం చేయరు. తెలంగాణ ప్రభుత్వం 24 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నది. మేం 5హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని మంచిగా పంటలు పండించుకుంటున్నం. లోవోల్టేజ్ సమస్య లేదు. రేవంత్ రెడ్డి అన్నట్లు 10 హెచ్‌పీ మోటర్లు పెడి తే.. ఎకరం పారే లోపే నీళ్లయిపోతయ్. మళ్ల ఊరి పారిస్తే మళ్ల అదే ఎకరం తడుస్తది. కిందికి పోయేలోపే అయి పోతయ్. ఇంకా రైతులందరు పెద్ద మోటర్లు వాడితే ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడుతుంది. స్టార్టర్, మోటర్ కాలిపో యే ప్రమాదం ఉంటుంది. ఇది రైతులకు ఆర్థికంగా నష్టం చేస్తుందే తప్ప మేలుచేయదు. అ ట్లోంటి కాంగ్రెస్ మాకు అవసరం లేదు. వా ళ్ల ను నమ్ముడద్దు.. మోసపోవద్దు. రైతులకు మం చి చేస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటం.

- కోల కిష్టయ్య, రైతు, చల్‌గల్ (జగిత్యాల మండలం)

కరెంట్ వాని ఇంట్లకెళ్లి ఇస్తున్నడా..?

మాది కథలాపూర్. నాకు ఊళ్లే పదికరాల భూమి ఉంది. నాటి కాంగ్రెస్ పాలనలో రెండు, మూడు ఎకరాకు మించి సాగయ్యేది కాదు. కరెంట్ ఎప్పుడు వస్తదో..? ఎప్పుడు పోతదో..? తెలిసేది కాదు. రాత్రనక పగలనక కష్టపడి, కరెంట్ కోసం కాపుగాసి బలిమీటికి మూడెకరాలు పారించుకునేది. అలాంటి బాధలు ఇంకెవరికీ రావద్దు. మేం బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకనే మా ముఖాలు తెల్లబడ్డయి. 24 గంటల కరెంట్ రావడం, ఇంకా మా ఊరి పరద కాలువ నిండుగా ఉండడంతో భూగర్భజలాలు బాగా పెరిగినయి. పండుగలా ఎవుసం చేసుకుంటున్నం. పదికరాలు మొత్తం సాగు చేస్తున్న. ఇప్పుడు కాంగ్రెసోడు వచ్చి మూడు గంటల కరెంటిస్తమంటున్నడు. 24 గంటలు ఉంటే వానికేం బాధ. వాని ఇంట్లకెళ్లి ఇస్తున్నడా..? 10 హెచ్‌పీ మోటర్ అంటున్నడట. వాడు కొనిస్తడా..? చెప్పాలి.

- ఒడ్డాటి రమేశ్‌రెడ్డి, రైతు (కథలాపూర్)

నమ్ముకుంటే మునుగుడే..

కాంగ్రెస్ ధరణిని బంగాళాఖాతంలో వేస్తానంటున్నది. అలా అయితే మళ్లీ భూ సమస్యలువస్తయి. కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరగాల్సివస్తది. నాడు పహాణీలు కావాలంటే డబ్బులు ఇచ్చి రోజుల తరబడి పట్వారీల వెంట చెప్పులరిగేలా తిరగాల్సి వచ్చేది. భూమి రిజిస్ట్రేషన్ కోసం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి పాలాన్ని తన పేరిట రిజిస్ట్రేషన్ చేసేది. దీంతో అధిక ఖర్చులు, శ్రమ ఉండేది. కానీ నేడు ధరణి ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పారదర్శకంగా నిమిషాల వ్యవధిలో జరుగుతున్నది. పహాణీ కావాలంటే రూ.10 ఇచ్చి మీసేవ సెంటర్లలో రెండు నిమిషాల్లో తీసుకుంటున్నం. పట్వారీ వ్యవస్థ ఉన్నప్పుడు భయమయ్యేది. ఏదైనా మాట్లాడితే మా భూమిని వేరే వారి పేరుమీద రాస్తాడేమోనని బిక్కుబిక్కుమంటూ వాళ్లు చెప్పినట్టు నడుచుకునేటోళ్లం. పట్వారీలు పైసలు తీసుకున్నాగానీ పనులు చేసేవారు కాదు. ధరణి వచ్చిన తర్వాత భూములు భద్రంగా ఉన్నాయి. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే మునుగుడే. ఆ పార్టీకి ఇక్కడ మనుగడే లేదు.

- దానరి రాజయ్య, రైతు, తిమ్మాపూర్(ధర్మపురి)

మోసకారుకు బుద్ధిచెబుతం

నాటి పాలనలో రెవెన్యూ చట్టాలను గుప్పెట్లో పెట్టుకొని రైతులను ముప్పు తిప్పలు పెట్టిన్రు. భూసమస్యలపై అధికారులను కలిస్తే వేలకు వేలు లంచాలు తీసుకునేటోళ్లు. పనిమాత్రం చేయ్యకపోదురు. ఇలా ఏండ్లపాటు ఇబ్బందులు పడ్డం. కానీ సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తెచ్చిన తర్వాత అన్నింటికి పరిష్కారం దొరికింది. భూములకు భద్రత దొరికింది. గతంలో రిజిస్ట్రేషన్ కావాలంటే జగిత్యాలకు పోయేటోళ్లం. పొద్దున పోతే వచ్చేవరకు రాత్రి అయ్యేది. కానీ ఇప్పుడు మండలాఫీసులల్నే రిజిస్ట్రేషన్ అయిపోతుంది. వెంటనే పట్టా బుక్కు చేతికి ఇస్తున్నరు. అంత మంచి ధరణిని తీసేస్తే మళ్లీ దోపిడీకి గురవుతాం. పటేల్, పట్వారి వ్యవస్థ మళ్లీ రాజ్యమేలుతది. ఒకరిపేరు మీద ఉన్న భూమి ఇంకొకరి పేరుమీదికి ఇజీగా మారిపోతది. ఇవన్నీ బాధలు మనకు అవసరమా..? ఇంతటి మోసగాళ్లు, దుర్మార్గులను ఎక్కడా చూడలే. మంచి ఉన్న దాన్ని తీసేసి మళ్లీ కష్టాలు పెడుతరట. ఒకెవ్వడు ఓటేయడు. ధరణిని కాపాడుకోవాలంటే రైతులంతా బీఆర్ఎస్‌కే జై కొట్టాలి.

- ఆకుల సత్తయ్య, రైతు, తిమ్మాపూర్(ధర్మపురి)

ధరణి పోతే అరిగోసే

జగిత్యాల, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ) : ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ భూముల భద్రత కోసం తెచ్చిన ధరణిని తొలగిస్తామని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలపై జిల్లా రైతులు భగ్గుమంటున్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్న ఆ పార్టీనే, తామే బంగాళాఖాతంలో వేస్తామని తేల్చిచెబుతున్నారు. ధరణితో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, భూములకు భద్రత పెరిగిందని, నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు అవుతున్నాయని చెబుతున్నారు. ఇది లేకుంటే ఇప్పుడు పెరిగిన భూముల ధరలను చూస్తే ఎన్ని మోసాలు, ఎన్ని గొడవలు జరిగేవోనని అంటున్నారు. ఒకప్పుడు తమ భూముల భద్రతపై అనేక అనుమానాలు ఉండేవని, ఇప్పుడు తమ భూములకు పూర్తి భద్రత ఏర్పడిందని చెబుతున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు ఆగం చేస్తున్నారని మండిపడుతున్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థలను నెలకొల్పి భూరికార్డులు తారుమారు చేసే సంస్కృతి ఆ పార్టీదని, ఇప్పుడు అదే వ్యవస్థను తెచ్చే ప్రయత్నం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఆ నాయకులను నమ్మితే మొదటికే మోసం వస్తుందని, మళ్లీ పాత వ్యవస్థతో అరిగోస తప్పదని హెచ్చరిస్తున్నారు. లంచం లేనిదే ఒక్క పనీ కాదని, లేదంటే నెలల కొద్దీ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తుందని, పైసలిస్తే రికార్డులు మారుతాయని, కొత్త పేర్లు పుట్టుకొస్తాయని నాటి రోజులను గుర్తు చేస్తున్నారు. పట్టా పాస్‌బుక్‌లో అనుభవదారు కాలం వస్తే గొడవలు మొదలవుతాయని, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ధరణి వ్యవస్థ కారణంగా ప్రతి పనులకు రైతులుబంధు పింఛన్లు పెట్టుబడి సహాయం క్రమం తప్పకుండా సులువుగా పడుతున్నదని, ఇప్పుడు ఈ పద్ధతి మారిస్తే గతంలోలాగే అధికారులతో తిప్పులు తప్పవని వాపోతున్నారు. కాంగ్రెస్ అచ్చేద లేదు.. సచ్చేద లేదు గానీ, పుటకోమాట చెబుతూ పరేషాన్ చేస్తున్నదని మండిపడుతున్నారు. ఆ పార్టీ అధికారంలోకి రాకుండానే అడ్డుకుంటామని, భూములకు రక్షణ కల్పించి, ఇబ్బందులు లేకుండా చేసిన కేసీఆర్‌ను మరోసారి సీఎంగా చేస్తామని స్పష్టం చేస్తున్నారు.

పాత వ్యవస్థతో పరేషానే

- మళ్లీ పైరవీలు, లంచాలు
- భూములకు భద్రత ఉండదు
- యజమానులు, కౌలుదారులకు గొడవలే
- కాంగ్రెస్ కుట్రలపై భగ్గుమంటున్న అన్నదాతలు
- ఆ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిక

ధరణిని తీస్తే వాళ్లను బొంద పెడుతం

తెలంగాణ రాకముందు ఉన్న పట్వారీ వ్యవస్థతో మస్తు ఇబ్బందులు పడ్డం. పహాణీ కావాలంటే వారి చేయి తడపనిదే వివరాలు ఇచ్చే వారు కాదు. చాలా మంది రైతులు రికార్డులు కావలెన్నా.. మ్యూటేషన్ కావాలన్నా పనులు వదిలిపెట్టి తహసీల్ ఆఫీసు చుట్టూ తిరిగెటోళ్లు. పైరవీకారుల చేతిలో నష్టపోయేటోళ్లం. కాంగ్రెసోళ్లు ధరణి తీసేసి భూమాత తీసుకొస్తాం అంటున్రు. అట్లయితే ఎవరో భూమి ఎక్కడ ఉంటుందో తెల్వది. రైతులను మళ్లీ బిచ్చగాళ్లను చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నది. వాళ్ల పాలనలో భూమి రిజిస్ట్రేషన్‌కు పొద్దున పోతే సాయంత్రం వచ్చేటోళ్లం. ఇప్పుడు ఎమ్మార్వో ఆఫీసులోనే 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ధరణితో అక్రమాలకు అస్కారం లేకుండా అయింది. కాంగ్రెసోళ్లను నమ్మితే రైతులు ఆగమే. ధరణి పోర్టల్‌ను తీసేస్తమని అంటున్న కాంగ్రెస్‌ను రైతులంతా ఏకమై బంగాళాఖాతంలో కలుపుతం. బొందపెడుతం

- మెంగని మల్లేశ్, రైతు, తిమ్మాపూర్(ధర్మపురి)

కాంగ్రెస్ పాలనే దరిద్రం



- నమ్మితే మళ్లీ పాత రోజులే
- 24గంటలు కరెంట్ తీసేస్తరు.. మూడు గంటలే ఇస్తరు
- అబి ఎప్పడిస్తరో తెల్వదు
- 10 హెచ్‌పీ మోటర్లతో బతుకులు ఆగమే
- మోటర్లకు మీటర్లు పెడుతరు.. నిండా ముంచుతరు
- ఈ ఎన్నికల్లో ఆ పార్టీని తరిమికొడుతం
- కరంట్‌చున కేసీఆర్‌కే మద్దతిస్తం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు

జగిత్యాల, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌ను నమ్మితే పదేండ్ల కిందటి పరిస్థితులు పనరావృతం అవుతాయని జిల్లా రైతులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ వచ్చేదాక ఎస్సారెస్పీ గోస పడ్డమా.. ఎన్ని కష్టాలు పడ్డమో ఆ భగవతునికే తెలుసని వాపోతున్నారు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, అన్నదాతలను ముంచే కుట్రలు చేస్తున్నారని మండిపడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలు అని చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. 24 గంటల కరెంట్ ఉన్న కాడ ఈ మాయమాటలేందని నిలదీస్తున్నారు. పైగా 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఉచిత సలహా ఇవ్వడంపై ఆగ్రహిస్తున్నారు. రెండు రోజుల క్రితమే ఆ పార్టీ అగలు రంగు బయటపడిందని, కేంద్రం మంత్రి నిర్మలా సీతారమన్ మాటలతో కాంగ్రెస్ మోటర్లకు మీటర్ల పెట్టే కుట్ర బట్టబయలైందని మండిపడుతున్నారు. వాళ్లను నమ్మితే మోటర్లకు మీటర్లు పెడుతరని, 24 గంటల కరెంట్ తీసేసి 3 గంటల ఇస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు వాళ్ల పాలనలో అరిగోస పడ్డామని, కరెంట్ ఎప్పుడొస్తుందో తెలియక జాగారం చేశామని, కండ్ల ముందే పంటలు ఎండుకుండే కన్నీళ్లు పెట్టుకున్నామని గుర్తు చేశారు. దొంగ రాత్రి కరెంట్ ఇచ్చి ఎందరో రైతుల ఉసురు పోసుకున్న ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు. కరెంట్ విషయంలో ఇటు బీజేపీ కూడా తెలంగాణ రైతులకు అన్యాయం చేసిందని ఆక్షేపిస్తున్నారు. కేసీఆర్ లేకుంటే తమ మోటర్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేసేవారని, కనీ, తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మోటర్లకు మీటర్లు పెట్టనివ్వని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా రైతులు గుర్తు చేసుకుంటున్నారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మరోసారి సీఎంగా చేసుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

ఆ పార్టీని నమ్మితే ఆగమైతం

మాకు మూడెకరాల పొలం ఉంది. కరంటుకు ఏ గోసా లేదు. పొలం మంచిగా పారుతున్నది. మునుపు గిట్ట కరెంట్ లేదు. నీళ్లు లేవు. కరంట్ కోసం మస్తు గోస పడ్డం. సగం పొలం పడావుంచేటోళ్లం. అప్పుడు గోస పెట్టిన కాంగ్రెస్, ఇప్పుడు కూడా మాయమాటలు చెబుతున్నది. మూడు గంటల కరంటు ఎట్ల సాల్తది? 10 హెచ్‌పీ మోటర్లు యాడ్నుంచి తేవాలి. లక్ష రూపాయలు కావాలంట. వాళ్లమేన్న ఇత్తరా..? వాళ్లకు వ్యవసాయం గురించి ఏం తెల్వదు. అందుకే అట్ల మాట్లాడుతుర్రు. ఆళ్లను నమ్మితే మోసపోతం. ఇప్పుడు కేసీఆర్ సారు కరెంటు బాగా ఇస్తుండు. నీళ్లకు, కరంటుకు ఏసొంటి తతిబిలిబు లేదు. మళ్ల కేసీఆర్ సారు రావాలే. లేకపోతే ఆగమైతం.

- బందెల కవిత, రైతు, చల్‌గల్ (జగిత్యాల మండలం)

ఎవుసం ఖతమైది.. కరువొస్తది..

తొమ్మిదేండ్ల కింద గింత మంచిగా కరెంటాడిది. కాంగ్రెస్ పాలనతో అన్నీ కష్టాలే. ఎవుసం అంటేనే ఎడుపువచ్చేది. మాకు చర్లపల్లిలో మూడెకరాలు ఉంది. 12 ఏండ్ల కింద వరి వేస్తే కరెంట్ లేక అంతా ఎండిపోయింది. కానీ కేసీఆర్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో కూరగాయలు పండిస్తున్న. నాకు నచ్చినప్పుడు చేసుకు పోయి స్విచ్ ఒత్తి నీళ్లు పారిస్తున్న. ఇగ కాంగ్రెసోళ్లు ఇచ్చే మూడుగంటల కరెంటు ఏడ సరిపోతదు. వాళ్లది దిక్కుమాలిన పాలన. దరిద్రం. వాళ్లు వస్తే ఎవుసం ఖతమైది. కరువు తాండవిస్తది.

- సట్ల లావణ్య, రైతు, చర్లపల్లి (జగిత్యాల మండలం)

వానికి తలెర్కనా..? తోకెర్కనా..?

ముసుపు ఎట్లుండె. తల్సుకుంటనే భయమైతది. రాత్రి పాలాలకు, చేలకు నీరు పెట్టడానికి పోయి అక్కడే పడుకునేటోళ్లం. ఉన్న కొద్దీసేపు కరెంట్‌తో ఒకటి, రెండు మడులు తడిసేవి. మిగిలిన పంటకు నీళ్లు లేకపోయేది. పంట చేతికొచ్చే సమయంల ఎండిపోయేది. పెట్టుబడి ఎల్లక ఎంతో మంది ఆత్మహత్య చేసుకున్నరు. అయినా అప్పుడు ఎవరూ పట్టించుకోలె. కానీ, మాకు కేసీఆర్ ఉన్నడు. మాకోసం ఎంతో చేసిండు. 24గంటల కరెంటిత్తండు. నీళ్లు పుష్కలంగా ఉన్నయ్. నాకు ఐదెకరాల పొలం ఉన్నది. కాంగ్రెసోళ్లు మూడు గంటలు కరెంట్ ఇచ్చి 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవలంటున్నరు. వాళ్లకు ఎవుసం గురించి ఏం తెలుసు? తలర్కనా..? తోకెర్కనా..? రేవంత్ రెడ్డి చెప్పినట్టు పెద్ద మోటర్లు వాడితే ఏం ప్రయోజనం? అందరూ ఒకేసారి వాడితే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా..? పేలిపోవు. ఆనాడు కాంగ్రెస్ రైతులను గిట్టనే అరిగోస పెట్టింది. ఇప్పుడు కూడా ఇట్లనే చేయాలని చూస్తున్నది. కానీ, మేం ఊరుకోం. ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తం. మా కష్టాలు తీర్చిన కేసీఆర్‌ను మళ్లోసారి గెలిపించుకుంటం.

- పెంట రాజవ్వ, రైతు, చల్‌గల్ (జగిత్యాల మండలం)

10 హెచ్‌పీ మోటర్ రేవంత్‌కు పెట్టాలి

మాది కథలాపూర్. నాకు ఊళ్లే ఐదెకరాల భూమి ఉంది. అందులో వరి. ఇతర పంటలు సాగు చేస్తున్న. తెలంగాణ వచ్చినంక ఫుల్ కరెంట్ వస్తున్నది. ఎప్పుడు పడితే అప్పుడు పొలం దగ్గరికి పోయి నీళ్లు పెట్టు కుంటున్న. గతంలో తెల్లందాక బాయిల కాడ చెద్దర్లేసుకొని వలిల పండుకొని కావలి కాసేది. ఇప్పుడు ఆ గోస తప్పింది. కానీ కాంగ్రెసోళ్లేమో మూడు గంటల కరెంట్ ఇత్తమని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టు కొమ్మని బుద్ధి తక్కువ మాటలు చెబుతున్నరు. పెద్ద మోటర్లు పేలితే ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోతది. రైతులేం అమాయకులు కాదు. వారి మాటలు నమ్మేందుకు. ఎక్కడ గుద్దాల్లో గుద్దుతం. ట్రైం అచ్చినప్పుడే వాళ్లకు బుద్ధి చెబుతం. మళ్లా మా కేసీఆర్‌నే తెచ్చుకుంటం.

- యాటకర్ల ధర్మయ్యరెడ్డి, రైతు (కథలాపూర్)

వాళ్లకు అధికారం ఇచ్చేది ఎవడు..

నాకు భూషణ్‌రావుపేటలో ఆరెకరాల వ్యవసాయ భూమి ఉంది. 20 ఏండ్లుగా వ్యవసాయం చేస్తున్నా. నాడు కరెంట్ కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డం. కానీ ఇప్పుడు రాత్రనక, పగలనక కరెంట్ ఉంటున్నది. పొలాలకు ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు నీళ్లు పెట్టుకుంటున్నం. పడావుపడ్డ భూముల్లో కూడా పంటలేసుకున్నం. రైతులందరూ సంతోషంగా ఉన్నరు. కానీ కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి మంచిగున్నదానిని కరాబు చేస్తా అంటున్నడు. ఓసారి మూడు గంటల కరెంట్ సాలంటున్నడు. ఇంకోసారి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నడు. ఆయనను చూస్తే పచ్చబడ్డ రైతులు బతుకుల్లో నిప్పులు పోసేందుకు కుట్రలు చేస్తున్నడు. అసలు మీకు అధికారం ఇచ్చేదేవరు..? మీరు పాలించేది ఎక్కడ..? మీరు మాట్లాడే మాటాలు ఏందో కొంచమైన ఆలోచన చేయరా.. తెలంగాణ ప్రజలు. ఇప్పటికే ఎన్నో ఎళ్లు కష్టాలు అనుభవించి ఇప్పుడు సుఖంగా ఉన్నాం. మళ్లీ సీఎం కేసీఆర్ సారే ముఖ్యమంత్రిని చేయాలని రైతులు ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారు.

- పురుట్టిపు మహిపాల్‌రెడ్డి, యువరైతు, భూషణరావుపేట(కథలాపూర్)

దరిద్రులు.. వాళ్లు అడుగుపెడితే నాశనమే..

మాది లక్ష్మీదేవిపల్లి. ఊళ్లే నాకు కొంత ఎవ్వసం ఉంది. ఇప్పుడు 24 గంటల ఫ్రీ కరెంట్‌తో రంది లేకుండా పంటలు పండించుకుంటున్న. కానీ ఎన్నికలు రాగానే కాంగ్రెసోళ్లు రైతులకు ఇది చేస్తాం. అది చేస్తాం. చందమామను తెచ్చిత్తం అని చెబుతున్నరు. ఇగ రేవంత్‌రెడ్డి తేలిసి తెల్వని ముచ్చట్లు జెబుతున్నడు. 3 సాగుకు మూడు గంటల కరెంట్ చాలని..రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని సలహాలిత్తున్నడు. ఆయనకు ఎవ్వసం గురించి తెల్వదని అట్లిగనే అర్థమవుతున్నది. అందుకే రైతులేవరూ ఆయన మాటలు పట్టించుకుంటలేరు. కిరికిరి ముచ్చట్లు నమ్మేటోళ్లు లేరు. మళ్లా కారు గుర్తుకు ఓటేసి సీఎం సారును గెలిపించేందుకు సిద్ధంగా 3గంటల కరెంట్ బచ్చే కాంగ్రెస్ మాకద్దు. వాళ్లంత దరిద్రులు ఎక్కడా లేరు. వాళ్లు ఎక్కడ అడుగు పెడితే అక్కడ నాశనమే. వాళ్లకు అధికారం కల్లనే.

- బద్ల గంగాధర్, రైతు, లక్ష్మీదేవిపల్లి(సారంగాపూర్)

అప్పట్లో అరిగోస పడ్డం

మాది చర్లపల్లి. కొంత ఎవ్వసం ఉంది. మాది రైతు కుటుంబం. నా దినృతనంలో మా నాన్న పొలం పనులు చేస్తూ కరెంట్ కోసం చాలా ఇబ్బందులు పడేటోడు. అప్పుడు నీళ్లు, కరెంటు లేక అరిగోస పడ్డం. నీల్లు లేక కాలమైనప్పుడు పత్తి పంట పెట్టి ఎకరం, రెండెకరాలు వరి పండిచ్చేది. ఇప్పుడు సెరువుల నీల్లున్నయ్, బోర్లాల్ల ఉన్నయ్. అట్లున్నందుకు కరెంటు గూడ ఎప్పుడు పోకుంట ఉన్నది. ఇప్పుడు వరి పంటనే ఎక్కువ పండిస్తున్నం. మూడు గంటల కరెంటు ఏ మూలకు మొదలుగూడ. అది రైతులను మోసం చేసేందుకే వ్యవసాయం గురించి తెల్వనోల్ల ఆసాంటి మాటలు మాట్లాడతరు.

- పూదరి నాగ జ్యోతి, రైతు, చర్లపల్లి (జగిత్యాల మండలం)

మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగాలా..?

కాంగ్రెస్ నాయకులు ధరణి తీసేసి భూమాత పోర్టల్ తీసుకొస్తమంటున్రు. అది వస్తే రైతుల భూములకు రక్షణ లేకుండా పోతుంది. పాత రోజులు వస్తయ్. రికార్డుల్లో పేర్లు మారుతయ్. ఆఫీసుల చుట్టూ తిరుగుడే అయితది. ఇప్పుడు పైసా లేనిదే పని కాదు. సీఎం కేసీఆర్ ధరణితో భూములకు భద్రత ఉంటుంది. ఏ రైతుకు ఎంత భూమి ఉన్నదో ఈజీగా తెలుసుకోవచ్చు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని ఎత్తివేస్తరు. కౌలు రైతులకు రైతుబంధు అందుకుంది. పోర్టల్‌లో కౌలుదారులు, అనుభవదారులకు స్థానం లభిస్తుంది. మళ్లీ గొడవలు మొదలైతయ్. అయినా కాంగ్రెసోళ్లు అప్పుడే కలలు కంటున్రు. వాళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు. రైతుల మంతా కేసీఆర్‌కు మద్దతు తెలుపుతున్రు. ఎట్లయిన గెలిపించుకుంటం.

- మ్యాకల గంగలచ్చం, రైతు, లక్ష్మీదేవిపల్లి (సారంగాపూర్)

తరిమితరిమి కొడుతం..

రాష్ట్రం రాక ముందు దళారీలు, పైరవీకారుల రాజ్యం ఉండేది. ఎంతో కొంత ముట్టజెప్పితనే పనులయ్యేవి. ఇప్పుడా ఆ పరిస్థితి లేదు. తెలంగాణ ప్రభుత్వం ధరణి తేవడంతో ఆ తిప్పులు తప్పినయ్. భూమి రిజిస్ట్రేషన్ తొందరగా అయిపోతది. ఎవరికీ రుపాయి ఇవాల్సిన అవసరం లేదు. పట్టా దారు పాసుబుక్ ఇంటికే వస్తది. ధరణి తీసేస్తే మళ్లీ పాత పరిస్థితి వస్తది. రైతులకు కష్టాలు మొదలైతయ్. పైసలేకుండా ఏ పనీ కాదు. ఇంత మంచిగున్న ధరణిని తీసివేస్తామన్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరు. ఇటువంటి నాయకులను గ్రామాల నుంచి రైతులందరూ తరిమికొడ్తరు.

- మలికంటి మల్లేశ్, రైతు, లక్ష్మీదేవిపల్లి, (సారంగాపూర్ మండలం)

చదివింపుల కోసమే 'భూమాత'

ధరణి పోర్టల్ వచ్చిన తర్వాతే రైతులకు రంది లేకుండా ఉంది. గతంలో భూ సమస్యలు ఇంటికి ఒకటి ఉంటుండె. కానీ ఇప్పుడన్నీ తగ్గిపోయాయి. ఇంకా భూమి మరొకరి పేరిట రిజిస్ట్రేషన్ కావాలంటే గతంలో జగిత్యాలకు పోయేది. కానీ ఇప్పుడు మండలంలోనే తహసీల్ ఆఫీసులతో రిజిస్ట్రేషన్లు సులభంగా జరుగుతున్నాయి. అయితే భూమి కొన్నవారు ఒకరోజు ముందువెళ్లి రిజిస్టర్ డాక్యుమెంట్లు, చలాన్లు కట్టి రాయించి పెట్టేది. మరుసటి రోజు సాక్షులను వెంట బెట్టుకొని వెళ్లే ఏ సాయంత్రానికో రిజిస్ట్రేషన్ పూర్తయేది. వ్యవసాయ పనులు చేసుకునేటోళ్లకు రెండురోజులు పని మునిగేటిది. ఈ పనులు గ్రామాల్లో ఉన్న పట్వారీలు, పైరవీకారుల ఆజమాయిషీలోనే జరిగేవి. అప్పుడు దస్తావేజు లేఖరికి కమీషన్లు ముట్టజెప్పుకోవాలి. ఆ తర్వాత వచ్చిన డాక్యుమెంట్లతో తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల్లో మార్చించుకోవడానికి ముడుపులు చెల్లించాలి. అప్పుడు సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణి రైతుల పాలిట వరంలా మారింది. అమ్మకం, కొనుగోళ్లు సులువుగా మారాయి. ధరణిని కాపాడుకోవాలంటే సీఎం కేసీఆర్ గెలిపించుకోవాలి. రైతుల మద్దతు సీఎం కేసీఆర్ కే. కాంగ్రెస్‌వాళ్లు అమ్మయ్యాల చదివింపుల కోసమే భూమాత తెస్తున్నరు. వారితో అయ్యేది లేదు. పోయేది లేదు.

- లింగం రవి, రైతు, తిమ్మాపూర్(ధర్మపురి)